RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి41 పేజీలు 04 ఆదివారం 27 జూలై 2025

# తెలంగాణ ఏర్పాటుకు జైపాల్ రెడ్డి కీలక పాత్ర



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత.. మళ్లీ అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. ముఖ్యంగా కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని ఆయన పదే పదే చెప్పేవారని అన్నారు. జైపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్నే తాము ముందుకు తీసుకెళు న్నామని చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటులోనూ జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని.. ఆయన లేకుంటే తెలంగాణ సాకారం అయ్యేదే కాదని కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీకూడా ఓసారి చెప్పారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు.

# ఎక్కువ మాట్లాడితే సీసీ ఫుటేజీ ఇస్తా



మన సాక్షి గొంతుక డెస్క్ సిఎం రమేష్ మాట్లాడుతూ , "కొన్ని నెలల క్రితం మీరు (కేటీఆర్) ఢిల్లీలో నా ఇంటికి వచ్చి కల్వకుంట్ల కవితతో సహా మీ అందరిపై కేసుల విచారణ నిలిపివేస్తే బీఆర్ఎస్ పార్టీని బీజేపిలో విలీనం చేస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా?విలీనం గురించి మా అధిష్టానంతో మాట్లాడి ఒప్పించాలని నన్ను రిక్వెస్ట్ చేసిన మాట నిజమా కాదా? కాదని చెప్పండి%ొ%. ఆరోజు మీరు మా ఇంటికి వచ్చినప్పుడు సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన వీడియోలు మీడియాకు విడుదల చేస్తాను.



# కేసీఆర్‌ను వదలని సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ ప్రసంగాల్లో ఎప్పుడూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తలుచుకోవడం తప్ప మరో అజెండా ఉండదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రాజకీయ చరిత్రను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను ప్రశ్నిస్తూ హరీశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.హరీశ్ రావు తన ప్రసంగంలో రేవంత్‌ను ఉద్దేశించి, "ఏనాడూ జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్. జై ఢిల్లీ, జై సోనియా, జై మోదీ అనడంలోనే ఆయన బిజీగా ఉంటాడు" అని వ్యంగ్యంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలు రాజీనామా చేయకుండా పారిపోయారని ఆరోపించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం

మన సాక్షి గొంతుక డెస్క్ మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ పథకం ఏ ఒక్క జిల్లాకో పరిమితం కాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో 5 రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ తో చర్చించినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.







# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాల పాటు వివిధ పదవుల్లో పనిచేసిన సీనియర్ నేత అశోక్ గజపతిరాజు ఇవాళ గోవా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టారు. గోవా రాజ్ భవన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో అశోక్ గజపతిరాజు గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.

# దమ్ముంటేరా.. నీ సవాల్ స్వీకరిస్తున్నా..

మన సాక్షి గొంతుక డెస్క్ అయితే సీఎం రమేష్ చేసిన ఆరోపణలపై కేటీఆర్ స్పందించారు. సీఎం రమేష్ చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా తెలిపారు. సీఎం రమేష్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే చర్చలకు తాను సిద్ధమని ప్రకటించారు. సీఎం రమేష్, - సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే.. హెచ్ సి యు రూ. 10000 కోట్ల స్కాం పైనా.. రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండిటిపైనా కలిసి చర్చకు తాను సిద్ధమని కేటీఆర్ ట్వీ లో తెలిపారు





# అధికారులను వదిలిపెట్టం.. మిత్తితో సహా చెల్లిస్తం

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌లోని ఇతర నేతల మాటలు చూస్తుంటే మేడిగడ్డ పగుళ్ల వెనక కుట్ర ఉన్నదని అనిపిస్తున్నదని చెప్పారు. పిల్లర్ల వద్ద శబ్దం వచ్చిందని అప్పట్లో కొందరు చెప్పినా ఎన్నికల హడావుడిలో పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు నిజమని అనిపిస్తున్నదని పేర్కొన్నారు. చంద్రబాబు కోవర్టు రేవంత్‌రెడ్డి గోదావరి నీళ్లను ఆంధ్రకు అప్పగిస్తున్నారని విమర్శించారు. సముద్రంలో కలిసే గోదావరి మిగులు జలాల విషయంలో కేంద్రం నోరు విప్పాలని, తెలంగాణ వాటా తేలుస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెడుతూ రేవంత్ తొత్తుల్లా వ్యవహరిస్తున్న పోలీసులు, అధికారుల పేర్లను బీఆర్‌ఎస్వీ నేతలు రాసిపెట్టుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే మిత్తితోసహా చెల్లిస్తామని హెచ్చరించారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం 27
జూలై 2025

# రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ "భగీదారి న్యాయ సమ్మేళనం"



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// దేశ రాజధాని ఢిల్లీలోని తల్కోటరా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "భగీదారి న్యాయ సమ్మేళనం" కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు శ్రీఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా వివిధరంగాల్లోప్రజాపాలనలోభాగస్వామ్యాన్నిపెంపొందించడానికి, న్యాయం, సమానత్వం, సంక్షేమ పరిపాలనపై చర్చించేందుకు ఉద్దేశించబడింది.సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ, "ప్రజలకి న్యాయం అందించాలంటే ప్రజలతో కలిసి పని చేయాల్సిన అవసరంఉంది.ప్రభుత్వ విధానాలు కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి" అని పేర్కొన్నారు.ప్రజాభాగస్వామ్యాన్నిబలపరచే విధంగా ఈ రకమైన సమ్మేళనాలు మార్గనిర్దేశకంగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో పలువురు జాతీయ స్థాయి ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, సంఘటిత వర్గాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో దేశవ్యాప్తంగా మంచి పాలనకు నూతన దారులు రూపొందించే దిశగా చర్చలు సాగాయి.




# సికింద్రాబాద్ బోయిన్ పల్లి పై హైడ్రా దృష్టి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 26 హైదరాబాద్ నగర వ్యాప్తంగా కబ్జారాయుళ్ల భరతం పట్టిన హైడ్రా అధికారులు ఇప్పుడు కంటోన్మెంట్ బోయిన్ పల్లి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. డ్రోన్ సర్వే ద్వారా వివరాలు సేకరించిన హైడ్రా ఎక్కడెక్కడ కబ్జాలు ఆక్రమణలు ఉన్నాయో గుర్తించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం రోజు కీలక సమావేశం నిర్వహించారు. కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే నెల మొదటి వారంలో కంటోన్మెంట్ బోయిన్ పల్లి ప్రాంతాల్లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ సమావేశం జరిగింది అని తెలుసుకున్న కబ్జాదారుల వెన్నులో వణుకు పుట్టింది. నాలలే ఆక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాళాలు కుదించి పోవడంతో రోడ్లపై నీరు అధికమవడం అధి కాస్త ఇండ్లలోకి చేరడం పై హైడ్రాధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు అధికారులు తెలిపారు.

# రైతులకు అవగాహన సదస్సు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్




మండల కేంద్రంలో పాక్స్ ముస్తాబాద్ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ, ఇఫ్కో మరియు ప్యాక్స్ ముస్తాబాద్ వారి ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్, నానో డి ఏ పి పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. భారతీయ రైతాంగ సహకార సంస్థ (ఇఫ్కో) అభివృద్ధి చేసిన నానో యూరియా (ద్రవ రూపం) దేశ వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుది. నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల, అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. ఉపయోగించని నత్రజని మొక్కలో నిల్వ చేయబడి, అవసరమైనప్పుడు నెమ్మదిగా విడుదల అవుతుంది. అధిక సామర్థ్యం 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం అయినా నత్రజనిని మొక్కలకు మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది, వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. నానో యూరియా నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని సూచించారు . రైతులు ఈ వినూత్న ఎరువును సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధిస్తుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇఫ్కో మేనేజర్ డి నరేష్ గారు, బాక్స్ డైరెక్టర్బాల ఎల్లం , ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ బి రాజు, ప్యాక్స్ సీఈవో భార్గవ్, రైతులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పండగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి చైతన్యపురి డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీ శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో శనివారం కాలనీ ప్రెసిడెంట్ కొల్లూరి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన బొడ్రాయి పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదన చారి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ స్పీకర్ మాట్లాడుతూ అమ్మవారి దయతో కాలనీవాసులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలియజేశారు. దైవచింతనతోనే ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందని మాజీ స్పీకర్ పేర్కొన్నారు. మాజీ స్పీకర్ ను ఆలయ నిర్వాహకులు అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ ప్రకాష్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, నాయకులు యాదగిరి ముదిరాజ్, నర్సిరెడ్డి, త్రివేది, భాశెట్టి అజయ్, రవి యాదవ్, ప్రవీణ్ చారి, కళ్యాణ్, రామకృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన.

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సిలువేరు స్రవంతి ఇంటికి అఖిలపక్ష నాయకులు శంకుస్థాపన చేసినారు.లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
అంబటి శాంతయ్య,ఆలస్యం
బసవయ్య,వంకాయలపాటి లచ్చయ్య,తోటకూరి వెంకట నరసయ్య,కంభం వీరభద్రం,
సిలివేరి సైదులు,ఆలస్యం రవి,
ముత్తినేని వెంకటేశ్వరరావు ,
కొమ్మినేని వెంకటేశ్వరరావు,
బండారుపల్లి నాగేశ్వరరావు,
ఎల్లంపల్లి చిన్నప్పరావు,వంకాయలపాటి గోపాలరావు,తన్నీరు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.




## నగరవ్యాప్తంగా జరిగిన బోనాల పండుగలో పోకిరిల భరతం పట్టిన షీ టీమ్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 26 హైదరాబాద్ నగర వ్యాప్తంగా గోల్కొండ బల్కంపేట ఎల్లమ్మ లాల్ దర్వాజా లష్కర్ బోనాలు వేడుకలలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోకిరిలను భారీ ఎత్తున పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు షీ టీం అధికారులు తెలిపారు. బోనాల సందర్భంగా మహిళలను వేధిస్తున్నారని సమాచారం మేరకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసును నమోదు చేశారు. హైదరాబాద్ వ్యాప్తంగా 644 మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఇందులో 92 మంది మైనర్లు కావడం గమనార్హం.



## రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి నిధులతో కమ్యూనిటీ హాల్ భూమి పూజ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాయం తో రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి నిధులతో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో యాదవ సంఘం 5 లక్షల నిధులతో కమ్యూనిటీ హల్ భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చీటి వెంకటనర్సింగ రావు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మందటి పద్మ నాంపల్లి, యాదవ సంఘం అధ్యక్షుడు జాంపెల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు మందటి దేవేందర్ కోశాధికారి మందటి మహేందర్, యాదవ సంఘ సభ్యులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 39 వ డివిజన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్లో గురించి శాంతినగర్



మన //సాక్షి //గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫ్లోర్ లీడర్ మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్ గారు,డివిజన్ ఇంచార్జ్ బెంద్రం రాజిరెడ్డి డివిజన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ శాంతినగర్ ఇన్చార్జ్ రామకృష్ణారెడ్డి శాంతినగర్ గల్లి గల్లి తిరిగి త్వరితగతిన రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్, సది రమేష్ మల్లేష్ ఎల్లయ్య, శ్రీనివాస్,, తదితరులు కాలనీ వాసులు శాంతినగర్ సమస్యలు వివరించడం జరిగింది




## ఆటో డ్రైవర్ వేగులపు వెంకట స్వామికిఆర్థిక సాయం 10,000

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం పెద్దంపేట.గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వేగులపు వెంకటస్వామి, హార్ట్ స్ట్రోక్ తో మరణించినందున వారి కుటుంబానికి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి గారు, పెద్దంపేట్ గ్రామానికి వచ్చి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి, పుట్ట శ్రీనివాస్ యాదవ్, వేముల పెద్ద శ్రీనివాస్, కోల స్వామి, మాటేటి రవి,కన్నా తిరుపతి గౌడ్ వేముల సురేష్, కొలిపాక చందు రెడ్డి, స్వామి, సాయి, మహిపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ పై బిజెపి స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 26 హైదరాబాద్ బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపి తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.బీసీ రిజర్వేషన్ల గురించి బీజేపీ నాయకులు తలో మాట తలో విధంగా ప్రకటిస్తున్నారని తెలంగాణకు చెందిన ఒక బిజెపి ఎంపీ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మంత్రి పదవుల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతాడు.... రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్ నైన్ లో చేర్చడం సాధ్యం కాదని ప్రకటిస్తాడు.... కేంద్రమంత్రి ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడుతాడు... ఇలా తలో రకంగా మాట్లాడడం ఏ పార్టీలోను లేదని తమది క్రమశిక్షణ గల పార్టీ అని స్వయం ప్రకటిత క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నవారు తలో విధంగా మాట్లాడడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు అసలు బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపికున్న స్టాండ్ ఏమిటో దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని, తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికల నిర్వహించడం ఎవరితరం కాదని ఆయన స్పష్టం చేశారు గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఒరేయ్ తాళ్లు వేసే నల్ల చట్టాల విషయంలో మడమ తిప్పారని ఇటీవల కాలంలో పాకిస్తాన్తో యుద్ధం విషయంలో ఆర్భాటంగా యుద్ధం ప్రకటించి ట్రంపు ( కంపు) ఆదేశాలతో యుద్ధానికి గుడ్ బాయ్ చెప్పారని, బీసీ కుల గణన చేయకుండా 11 సంవత్సరాలు తప్పించుకు తిరుగుతూ దేశవ్యాప్తంగా లేచిన బీసీ ఉద్యమాలకు తలొగ్గి బీసీ కుల గణనకు ఆర్డినెన్స్ జారీ చేశారని అలాగే ఇప్పుడు కూడా షెడ్యూల్ లైన్లో చేర్చకుండా తప్పించుకోలేరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## 30 లక్షలతో 38 డివిజన్ పైప్ లైన్ ప్రారంభించారు

# కాంగ్రెస్ నాయకులు

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంలో, డివిజన్ లో రూ. 30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న యూజీడీ (యు జి డి) పైప్ లైన్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకల పోశం ఆధ్వర్యంలో, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు అనిల్ నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, రామగుండం కార్పొరేషన్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాజీ కార్పొరేటర్ పాతిపెల్లి ఎల్లయ్య పాల్గున్నారు ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగవుతాయని, ఇది రామగుండం అభివృద్ధికి మరో పెద్ద అడుగుగా నిలుస్తుందని నాయకులు తెలియజేశారు.



# ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ని సందర్శించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి : మంచిర్యాల, జులై 26. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని సాయి కుంట ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం,వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం సేవించారు. ప్రభుత్వం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తుందని ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూస్తామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే హాస్టల్ వార్డెన్ కి తెలియజేయాలని కోరారు.



# ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం జూలై 26 మన సాక్షి గొంతుక ( గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం లోని ధమన్నపేట్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంని మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా భీమ సంతోష్ మాట్లాడుతూ. పశువుల ఆరోగ్య క్షేమం కొరకు వైద్యులు అందుబాటులో ఉంటారు కాబట్టి వారి వివిధ పెంపుడు పశువులను 180 కి తీసుకువచ్చి వాటి చికిత్స నిమిత్తం అవసరమైన మందులను వైద్యుల సలహాలు సూచన మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పాలక వర్గం సభ్యులు తిరుపతి,కొమురయ్యా, రాజయ్య,శివయ్య,సురేందర్ రెడ్డి,మార్కెట్ కార్యదర్శి ఎ వరలక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.



"ఈ ఉచిత పశు వైద్య శిబిరం లో పశు వైద్య అధికారి రవీందర్ సిబ్బంది,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల, జులై 26. మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ ను బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ.... పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బిసి రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. అలాగే దేశంలోని తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టలేరో బీసీ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా దక్కకపోవడం బాధాకరమని, దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని రాష్ట్రాన్ని 78 సంవత్సరాలుగా పాలిస్తున్నారని పేర్కొన్నారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా సామాజిక న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని రాజ్యాంగం చెప్తుంటే ఈ అగ్రకులాలు బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, సీనియర్ నాయకుడు కర్రె లచ్చన్న, జిల్లా కార్యదర్శి శాఖపురి భీమ్సేన్, నాయకులు అంకం సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# లిటిల్ ఛాంపియన్స్ పాఠశాలలో ఘనంగా రెడ్‌కలర్‌డే కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ ఛాంపియన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులందరూ రెడ్ కలర్ దుస్తులు ధరించి అలరించారు.వివిధ రకాల రెడ్ కలర్ వస్తువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు రెడ్ కలర్ డే జరుపడం చాలా సంతోషంగా ఉందని,పాఠశాలలో చిన్నారులకు యాక్టివిటీ ఆధారిత విద్యను అందిస్తున్నామని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతంలో అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వారికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కడారి స్వామి,బండారు ఉపేందర్,నవీన్,నరేష్, పిల్లి పరిమళ,చంద్రకళ,రమాదేవి జిన్ని,సుబ్బి,జ్యోత్స్న,అఖిల,హసీనా, సోనాలి,జ్యోతి మరియు రొండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: శనివారం ఉదయం గుర్రంపోడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ అధ్యక్షతన మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు బిజెపి ఎస్సీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు స్థానిక సంస్థల మండల ఎన్నికల ఇంచార్జి గోలి ప్రభాకర్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలను మరియు జెడ్పిటిసి స్థానలను బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బిజెపి అని, కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రజలను మోసం చేస్తుంది అని అందులో నుండి ముస్లింలను తొలగించినప్పుడే నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుంది అని ప్రతి కార్యకర్త ఈ విషయాలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేరవేయాలని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ %డ% మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముసుగు పృధ్వీ ,మండల ప్రధాన కార్యదర్శి జినుకల వెంకటేష్ ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు మండల సీనియర్ నాయకులు తెలుకుంట్ల రవి మండల ఉపాధ్యక్షులు గోగుల రవి మంటిపల్లి శేఖర్, వెంకటాపురం శ్రీను, బొడ్డుపల్లి కొండల్, ఎరుకొండ తిరుమలేశ్ ,కసర్ల నరేష్ , బొడ్డుపల్లి ప్రవీణ్,సిలివేరు కిరణ్ ,చంద్రమౌళి,గిరి పర్శరాములు ,వద్దెగోని మని,మట్టిపల్లి లింగయ్య,నాయిని వెంకట్ రెడ్డి, తవిటి నాగరాజు,మామిడి నాగరాజు,నేతల భారత్,బొల్లి శంకర్,చందంపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



# గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా మరో మూడు రోజుల్లో రేషన్ కార్డుల పంపిణీ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 26 గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధమైంది. హైదరాబాదులో 29.525 మేడ్చల్ మల్కాజ్ గిరి లో 26.834 కొత్తగా కార్డులు మంజూరైనట్టు అధికారులు తెలిపారు. మంజూరైన ఈ తెల్ల రేషన్ కార్డులు మూడు రోజులలో పంపిణీ చేయనున్నట్లు తెలుస్తుంది. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పౌరసరఫరాల అధికారులు తెలిపారు. మార్పులు చేర్పులకు కూడా అవకాశం ఉండడంతో జిహెచ్ఎంసి పరిధిలో భారీగా దరఖాస్తులు వచ్చాయని అర్హులను బట్టి కార్డులు అందజేస్తామని సివిల్ సప్లై అధికారులు మీడియాకు తెలిపారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం 27 జూలై 2025



# సైనికుల త్యాగాలకు ప్రతిబింబంకార్గిల్‌దివస్”

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల్, జూలై 26. సైనికుల త్యాగాలకు ప్రతిబింబం “కార్గిల్ దివస్” అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని సైనికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పేదల భూమిని ఆక్రమించడం తప్పు అని తెలియదా?

దళిత వాడా వరదలతో మునిగి పోతుంది అని మొసలి కన్నీరు కారుస్తున్న నాయకుడుదళితుల మీద అంత ప్రేమ ఉంటే దళితుల ఇళ్ల స్థలం కబ్జా చేయవచ్చా ? అని అంటున్న ప్రజలు. సిపిఎం మండల కార్యదర్శి మంద సైదులుమన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ తొండల గోపవరం గ్రామ పంచాయతీ తొర్లపాడు గ్రామంలో అధికార పార్టీ నాయకులు గల భూమిని ఆక్రమించి,ఇళ్ల స్థలాలను వ్యవసాయ భూమిగా మార్చి సాగుచేసుకుంటున్నారు అని స్థానిక దళిత వాడా ప్రజలు వాపోతున్నారు.దళితుల మీద ప్రేమతో ఎస్ సీ కాలనీ మునిగిపోతుంది అని కొంతమందికి నోటీస్లు పంపించి కక్ష సాధింపు చర్యలు చేసిన నాయకులకు పేదల భూమిని ఆక్రమించటం తప్పు అని తెలియదా? అంటూ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.పేద ప్రజలపై మొసలి కన్నీరు కార్చే రాజకీయ నాయకులు ఇప్పటికీ అయిన పేద ప్రజల అభివృద్ధి చెందాలి అనే ఆలోచన ఉంటే లో పేదల ఇళ్ల స్థలాలు ఆక్రమించిన మీరు తక్షణమే ప్రభుత్వ అధికారులను పిలిపించి తమరు సాగు చేసుకుంటున్న భూమిలో నుంచి ఇళ్ల స్థలాన్ని వేరు చేసి అధికారాన్ని ఉపయోగించి గ్రంథాలయాన్ని నిర్మించి దళితుల అభ్యున్నతికి తోడ్పడాలి అని హితవు పలికారు.ఈ సమస్యపై తగు విచారణ జరిపించి ఆక్రమణకు గురైన దళితుల ఇళ్ల స్థలం వెలికి తీయాలని స్థానిక తాసిల్దార్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్కి మరియు జిల్లా కలెక్టర్ గార్లకు స్థానిక ప్రజలు మరియు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు విజ్ఞప్తి చేస్తూ వినతపత్రం అందజేశారు.



# ఆగస్టు 2న చేవెళ్లలో చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్

మనసాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 2 న చేవెళ్లలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు.చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ముఖ్య నాయకుల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు, జిల్లా ఇంచార్జి మాసాయిపేట యాదగిరి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 2 న చేవెళ్లలో వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహా, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల్ల శివశంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్, చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెళ్ళ ప్రవీణ్, మొయినాబాద్ అధ్యక్షులు మహేందర్, నరసింహ పాల్గొన్నారు.


# ఈనెల 30న ముచ్చోనిపల్లికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక .అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణగోడపత్రిక విడుదల

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి 26 విజయ భాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఈరోజు ఉదయం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఐజ ఆంజనేయులు మాదిగ గారి ఆధ్వర్యంలో గట్టు మండలం ముచ్చనిపల్లి గ్రామంలో ఈనెల 30వ తేదీన



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి లిపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు.. ఇట్టి కార్యక్రమం సందర్భంగా ముచ్చోనిపల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఐజ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి దాని అనుబంధ సంఘాలు కుల సంఘాలు, అభ్యుదయ సంఘాలు మరియు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ రాజు, క్రిస్టఫర్, చాగదోన తిమ్మన్న, బల్లి ప్రసాద్, తూముకుంట కిష్టన్న, తప్పెట్ల మోరుసు తిమ్మప్ప, విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు దేవేందర్, భాస్కర్, యోహాను, వీరేష్, మోషన్న, పల్లెన్న, అశోక్, దుబ్బ వీరేషు, ప్రసాద్, వీరన్న తదితరులు పాల్గొన్నారు





# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి..


ప్రజా సమస్యలే బిజెపిని గెలిపిస్తుంది మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 26 హైదరాబాద్ అమ్రాబాద్ మండల కేంద్రం ఎం కే ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎం పి టి సి జెడ్ పి టి సి స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి. మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాజీ మండల అధ్యక్షులు గోలి రాజు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ గాదే అశోక్ బట్టి పరమేష్ ఏలిజాల చంద్రయ్య నోముల రాజు గౌడ్ నోముల శంకర్ గౌడ్ భోగరాజు శంకర్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ పరమేష్ శంకర్ ప్రసాద్ వెంకన్న ప్రశాంత్ కడారి లక్ష్మణ్ నితీష్ భరత్ రాజు అభిరామ్ అజయ్ నితీష్ నోముల శంకర్ గౌడ్ మాదని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఐబీఎస్ కళాశాలలో కార్గిల్ విజయం దినోత్సవ ఉత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి వీరులు చరిత్రను చెక్కారు. వారి త్యాగం మన భవిష్యత్తుకు ఇంధనమవుతోందని ప్రొఫెసర్ శైలేందర్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కళాశాలలో అధికారిక క్రీడల, ఫిట్‌నెస్ క్లబ్ అయిన టీమ్ విఏపిఎస్ జాతీయభక్తితో కూడిన గొప్ప ఉత్సాహంతో కార్గిల్ విజయం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐబీఎస్ క్యాంపస్ లో నిర్వహించిన పరిగెత్తే కార్యక్రమం ద్వారా కార్గిల్ యుద్ధ సమయంలో భారత జవాన్లు చూపిన ధైర్యం, సహనశక్తి, సంకల్పానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నాం రిటైర్డ్ ఆర్మీ వెటరన్ కల్నల్ ఉ. వెంకటేశ్వరరావు ఆయన కార్గిల్ యుద్ధ సమయంలో భారత సాయుధ దళాల వీరత్వాన్ని గురించి తెలిపిన స్ఫూర్తిదాయకమైన అనుభవాలు ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పృశించాయి. ఈ కార్యక్రమాన్ని గౌరవప్రదంగా మార్చింది ప్రొఫెసర్ శైలేందర్ సింగ్ బిష్ట్, ప్రొఫెసర్ శ్వేతా సింగ్, విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొ. మాధవి గరికపార్థి సాన్నిధ్యం. వారి అచంచలమైన సహకారం ప్రోత్సాహం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైంది. మనందరం ఎప్పుడూ గుర్తుంచుకోవలసిన మాట. మీరు ఇంటికి వెళ్లిన తర్వాత, మమ్మల్ని గురించి చెబుతూ చెప్పండి. మీ రేపటి కోసం, మేము మా ఈరోజును జై హింద్ అని అర్పించాము.



# స్థానిక సంస్థ ల్లో వికలాంగులకు ప్రతి నిధ్యం కల్పించాలి....

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 26 (మన సాక్షి గొంతుక :) వికలాంగులహక్కుల జాతీయ వేదిక కమిటీ కార్యాలయంలో లింగాల బల్ మూర్ పదరఅచ్చం పేట్ మండలాల అధ్యక్షులు కార్యదర్శి తో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించి న అవంచ దేవేందర్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల కి సంబందించిన వికలాంగులు హాజరై ఈ సమావేశం లో రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు స్థానిక సంస్థ ఎన్నికల్లో నామినేటెడ్ సభ్యులు గాఅవకాశం కల్పించా లని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ రాజశేఖర్ నాయక్ నాగర్కర్నూల్ జిల్లా ఇంచార్జ్ అంగోతు శంకర్ జిల్లా సలహా దారులు చాంద్ పాషా బాల్మూర్ మండలధ్యక్షులు రామస్వామి అచ్చంపేట మండలంధ్యక్షులు మల్లయ్య సుధాకర్ మహేష్ విజయ్ చిట్టి గోరి అంజి టౌన్ అధ్యక్షులు గణేష్ కుమార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన వ్యక్తి కుటుంబానికి సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో ఇజ్జగిరి కిష్టయ్య గత వారం రోజుల క్రితం మరణించగా, వారి కుమారుడు ఇజ్జగిరి



అమ్మదాస్ స్నేహితులు ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి స్నేహితులంతా కలిసి వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి స్నేహితులంతా ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరారం పాండు దామెర సురేష్, అతని స్నేహితులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి గురై వ్యక్తి మృతి

మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ ) మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో తీవ్ర విషాదం... గ్రామానికి చెందిన పాలకొండ రమేష్ లారీకి తాకినా వైర్లను సరిచేస్తున్న సమయం దురదృష్టవశాత్తు విద్యుత్ ఘతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించి జగిత్యాల ఏరియా ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బిఅర్ఎస్ చేస్తున్న వదంతులు నమ్మవద్దు...

రైతులు తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి. బిఅర్ఎస్ చేస్తున్న యూరియా కొరత అంటూ వందతుల పై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ప్రజలల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని,యూరియా సరిపడా యూరియా అందిస్తుంది. రైతులకు కావలసినంతా కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రం తో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం చూస్తుందని



పాండురంగా రెడ్డి వెల్లడించారు కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాద్యమాలలో, సోషల్ మిడియాలో విష ప్రచారం చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,,,ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు తగినంత యూరియా ఉందన్నారు..రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి అన్నారు...

కప్పాటి పాండురంగా రెడ్డి
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



# స్థానిక ఎన్నికలలో యాచారం మండలంలోబిజెపిజెండాఎగరాలి

రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపా రావు  మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలం కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ దివాస్ సందర్భంగా భారత సైనికులకు ఘనంగా నివాళులర్పించి. స్థానిక ఎన్నికల కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పాపరావు  మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేక పోతున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చక  రోజుకొక మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్  ఆచూకీ లేకుండా పోయిందని, రాబోయే స్థానిక ఎన్నికలలో నరేంద్రమోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలం లో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు ఎక్కవ స్థానాలు గెలవాలని అన్నారు. తదనంతరం రంగా రెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండలం ఎన్నికల ప్రభారీ  బోసుపల్లి ప్రతాప్,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్రిపల్లి అంజయ్య యాదవ్ ,ఎన్నికల మండల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. అందరం సమిష్టిగా కష్టపడి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేసి ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య , గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికార్ రమేష్,పగడాల శ్రీశైలం,మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్ తో పాటు నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# చలో జణహీూ కార్యాలయ ముట్టడికి తరలిన మున్సిపల్ కార్మికులు

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 26 విజయ భాస్కర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(%జ×ఖ% అనుబంధం) ఆధ్వర్యంలో ఈరోజు జరగనున్న చలో %జణహీూ% కార్యాలయం ముట్టడికి గద్వాల పట్టణ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ అయ్యేంతవరకు 26,000 కనీస వేతనం ఇవ్వాలని, కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు %ూఖీ,జుూ×% సక్రమంగా అందేలా చూడాలని తదితర డిమాండ్లతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతి మున్సిపాలిటి నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఘట్టన్న, జిల్లా కోశాధికారి మహేష్ కుమార్, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ,%ఎ%. రవి మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ధన్యవాదాలతోజిశివ పట్టణ అధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా


# ధైర్య సాహసాలు,పరాక్రమం,త్యాగం,వ్యూహాత్మక పట్టుదల, దౌత్య విజయానికి ప్రతీకయే కార్గిల్ యుద్ధం.

**పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన చిరస్మరణీయ విజయమె కార్గిల్ విజయ్ దివస్.యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను మరోసారి గుర్తు చేసుకుందాం.!**
**రేపటి తరానికి,నేటి యువత,విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్,, చిక్కిరి శ్రీకాంత్  మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం**



సరిహద్దుల్లోని వ్యూహాత్మక ప్రాంతాలను ఆక్రమించుకుని,పట్టుసాధించుకోవడమే లక్ష్యంగా పాకిస్తాన్ పన్నిన కుట్రను భారత సైన్యం పటాపంచలు చేసిన ఘటనకు సాక్ష్యమే కార్గిల్ యుద్ధం.1999లో జరిగిన ఈ యుద్ధంలో పాకిస్తాన్‌కు చావు దెబ్బతగిలింది.ఉగ్రవాదుల వేషంలో భారత భూభాగంలోకి ప్రవేశించిన పాక్ సైనికులు..భారీ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు.అయితే పాక్ పాచికలను పారకుండా చేసిన ఇండియన్ ఆర్మీ..ఆపరేషన్ విజయ్ పేరుతో.. వారిని తరిమికొట్టింది. ఈ కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌ను మట్టికరిపించేందుకు భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది. పాకిస్తాన్ దెబ్బను సమర్థవంతంగా ఎలా తిప్పికొట్టింది. భారత సైనికులు ప్రాణాలకు తెగించి.. చేసిన పోరాటానికి సంబంధించిన విషయాలను 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా తెలుసుకుందాం.దేశ విభజన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధాల్లో కార్గిల్ యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. ఇది జరిగి పాతికేళ్లు పూర్తయినా...ఇప్పటికీ ఆ యుద్ధంలో భారత సైనికులు చూపించిన తెగువ,పోరాటపటిమ, వారి వీరత్వం గురించి కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నాం. కార్గిల్ యుద్ధంలో భారత్ విజయానికి గుర్తుగా.. ఏటా జూలై 25వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య జరిగిన భారీ సైనిక పోరాటం ఇదే. ఈ కార్గిల్ యుద్ధం.. దౌత్యపరంగా,అంతర్జాతీయంగా మన దేశానికి పెను సవాలును విసిరింది. పాక్ పన్నాగాలను పసిగట్టడంలో భారత ఇంటెలిజెన్స్ సంస్థలు మొదట్లో విఫలం అయినా.. యుద్ధ క్షేత్రంలో మాత్రం.. సైనికులు భారత్ సత్తా ఏంటో పాకిస్తాన్‌కు రుచి చూపించారు.కార్గిల్ యుద్ధంలో భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది.. పాక్ దెబ్బను ఎలా తిప్పికొట్టింది?అసలేం జరిగింది?1999లో భారత్ సరిహద్దుల్లో కీలకంగా, వ్యూహాత్మకంగా ఉన్న సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు పాక్ భారీ కుట్రకు తెరలేపింది. లధఖ్‌లోని కార్గిల్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైనికులు.. ముజాహిదీన్ వేషంలో అత్యంత ఎత్తైన కొండ ప్రాంతాల్లోకి చొరబడ్డారు. అక్కడ క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. స్థానికంగా ఉండే గొర్రెల కాపరులు.. పాకిస్తాన్ క్యాంపులను గుర్తించి.. ఆ సమాచారాన్ని భారత సైన్యానికి అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కొంతమంది ఇండియన్ ఆర్మీ.. మొదట వారిని ఉగ్రవాదులు అని భావించాయి.కానీ ఆ తర్వాత...వారు ఉగ్రవాదుల వేషంలో ఉన్న పాకిస్తాన్ సైనికులు అని గుర్తించారు.1999 మేలో ప్రారంభమైన కార్గిల్ యుద్ధం..జూలై 25వ తేదీతో ముగిసింది.పాక్ సైన్యాన్ని గుర్తించేందుకు వెళ్లిన ఐదుగురు సైనికులను మొదట బలితీసుకున్నారు.ఆ తర్వాత ముఖ్యంగా ద్రాస్,కక్సర్,బటాలిక్, ముష్కో సెక్టార్లలోని వ్యూహాత్మక శిఖరాలను పాకిస్తాన్ ఆర్మీ ఆక్రమించింది.ఆపరేషన్ విజయ్ ప్రారంభించిన భారత్‌సరిహద్దుల్లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న భారత్.. పాక్ సైన్యాన్ని తరిమికొట్టేందుకు ఆపరేషన్ విజయ్ మొదలుపెట్టింది.భారీగా సైనికులు,ఆయుధాలు,మందుగుండు సామగ్రిని యుద్ధ ప్రాంతానికి తరలించింది. అయితే మొదట్లో భారత్‌కు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి.ఎందుకంటే పాకిస్తాన్ సైన్యం.. ఎత్తైన కొండలపైన ఉండగా.. భారత సైనికులు మాత్రం కింది నుంచి దాడి చేయడం వల్ల పట్టు సాధించలేకపోయారు.వీటికితోడు సియాచిన్ ప్రాంతంలో మంచు,చలి వంటి వాతావరణ పరిస్థితులను తట్టుకుని యుద్ధం చేయడం కష్టంగా మారింది.బోఫోర్స్‌ను రంగంలోకి దింపిన భారత్.!ఎత్తైన ప్రాంతం నుంచి పాక్ చేస్తున్న దాడులను నిలువరించేందుకు భారత సైన్యం బోఫోర్స్ హోవిట్జర్లు (బోఫోర్స్ ఫిరంగులు) రంగంలోకి దింపింది.ఇవి ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న శత్రువుల బంకర్లపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి.. భారీ నష్టాన్ని కలిగించాయి.కార్గిల్ యుద్ధం చేసింది మేమే..ఎట్టకేలకు పాతికేళ్లకు ఒప్పుకున్న పాక్.!రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుండటంతో భారత వాయుసేన రంగంలోకి దిగింది.ఆపరేషన్ సఫేద్ సాగర్ పేరుతో శత్రు స్థావరాలపై వైమానిక దాడులకు దిగింది.కార్గిల్ అంటే ఎత్తైన భూభాగం,ఇరుకైన లోయలు,పాకిస్తాన్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ దాడులు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు పెను సవాళ్లను విసిరాయి. దీంతో మొదట్లోనే ఇంజిన్ వైఫల్యం కారణంగా ఐఏఎఫ్ ఒక మిగ్-27 ఫైటర్ జెట్‌ను కోల్పోయింది. దాని పైలట్ నచికేతను పాకిస్తాన్ యుద్ధ ఖైదీగా బంధించింది. ఇక మరో మిగ్-21 యుద్ధ విమానాన్ని పాక్ దళాలు కూల్చివేయడంతో దాని పైలట్ అజయ్ అహూజా అమరుడయ్యాడు.యుద్ధంలో వ్యూహాలు మార్చిన ఐఏఎఫ్.!మొదట్లోనే ఎదురుదెబ్బలు తగలడంతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వ్యూహాలను మార్చేసి యుద్ధాన్ని కొనసాగించింది. శత్రుదేశం క్షిపణులకు చిక్కకుండా ఉండేందుకు.. 32 వేల అడుగుల ఎత్తు నుంచి దాడులు చేయడం ప్రారంభించింది. మిరాజ్ 2000 వంటి అధునాతన ఫైటర్ జెట్లు లేజర్ గైడెడ్ బాంబులను ఉపయోగించి పాకిస్తాన్ సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి.దీంతో అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ కార్గిల్‌లో యుద్ధం లాంటి పరిస్థితిని ప్రకటించారు.చైనా 'వాటర్ బాంబ్'.. బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్, భారత్‌కు ఎలాంటి ముప్పు పొంచి ఉంది?పట్టుబిగించిన భారత్‌పాకిస్తాన్ సైన్యం ఆక్రమించిన టోలోలింగ్ శిఖరాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని.. కార్గిల్ యుద్ధంలో ఇండియన్ ఆర్మీ తొలి విజయాన్ని దక్కించుకుంది.టోలోలింగ్ విక్టరీ.. భారత సైన్యానికి మాత్రమే కాకుండా.. యుద్ధంలో విజయం సాధించగలమని దేశ ప్రజలకు ధైర్యాన్నిచ్చింది.శ్రీనగర్-కార్గిల్-లేహ్‌లను అనుసంధానించే హైవేకు కీలకమైన పాయింట్‌గా టోలోలింగ్ శిఖరం ఉంటుంది.టైగర్ హిల్ సహా ఇతర శిఖరాలు ఇండియన్ ఆర్మీ స్వాధీనంటోలోలింగ్ విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో భారత సైన్యం టైగర్ హిల్, పాయింట్ 4875 (బాత్రా టాప్), పాయింట్ 5140 వంటి వ్యూహాత్మకంగా కీలకంగా ఉన్న శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.అందుకు భారత సైనికులు భీకర పోరాటం చేశారు.ఈ పోరాటంలోనే విక్రమ్ బాత్రా, మనోజ్ పాండే వంటి చాలామంది భారత సైనికులు ప్రాణాలు త్యాగం చేశారు.పాక్ రహస్యాలను గుర్తించిన భారత సైన్యంస్థానికంగా నివసించే ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడంతోపాటు.. యుద్ధంలో పట్టుబడిన పాక్ చొరబాటుదారులను విచారణ చేసి.. భారత సైన్యం కీలక వివరాలను సేకరించింది. అదే యుద్ధంలో ఇండియన్ ఆర్మీకి బాగా ఉపయోగపడింది.అంతేకాకుండా పాకిస్తాన్ సైనికుల రేడియో కమ్యూనికేషన్‌లను ట్యాప్ చేసి.. వాటిని విశ్లేషించడం ద్వారా శత్రువుల కదలికలు, వారికి ఆయుధాలు ఇతర వస్తువులు సరఫరా అయ్యే మార్గాలను గుర్తించడం యుద్ధంలో భారత్ పైచేయి సాధించేందుకు దోహదపడ్డాయి. అదే సమయంలో పాక్ బలహీనతల గురించి కీలక సమాచారం అందింది.ఇంటెలిజెన్స్ లోపాలు సరిదిద్దుకోవడంభారత్, పాక్ సరిహద్దుల్లో ఇంతటి భారీ కుట్రకు తెరలేపినా.. దాన్ని ముందే పసిగట్టడంలో రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ఘోరంగా విఫలం అయింది. పాక్ సైన్యం భారీ చొరబాటును ముందే గుర్తిస్తే.. ఇంతటి యుద్ధం జరిగేది కాదనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ సమస్యను భారత్ అధిగమించి.. యుద్ధంలో పోరాటం చేసింది. పాక్ సైన్యం చొరబాటు గురించి సమాచారం అందిన వెంటనే.. నిఘాను ఏర్పాటు చేసి.. ప్రతిస్పందించింది.పాక్‌పై అంతర్జాతీయ ఒత్తిడి తెచ్చిన భారత్ఒకవైపు సరిహద్దుల్లోకి చొరబడిన పాక్ సైన్యాన్ని తరిమికొడుతున్న భారత్.. మరోవైపు..అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావడంలో సఫలం అయింది. కార్గిల్ యుద్ధం సమయంలో దౌత్యపరంగా కీలక చర్యలు తీసుకుంది. భారత్ దౌత్యంతో పాకిస్తాన్ చొరబాట్లను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని బేషరతుగా వెనక్కి రప్పించాలని.. అప్పటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీవ్రంగా ఒత్తిడి చేశారు. ఒకవైపు అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితోపాటు.. భారత సైన్యం చేస్తున్న దాడులను తట్టుకోలేకపోయిన పాక్ సైన్యం.. వెనక్కి తిరిగి పారిపోయింది.యుద్ధం ముగింపు, విజయ్ దివస్.!భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం పారిపోవడంతో 1999 జూలై 14వ తేదీన ఆపరేషన్ విజయ్ సక్సెస్ అయిందని ఇండియన్ ఆర్మీ అధికారికంగా ప్రకటించింది. ఇక చిట్టచివరి పాక్ సైనికుడిని భారత గడ్డపై నుంచి తరిమికొట్టిన తర్వాత.. జూలై 26వ తేదీన కార్గిల్ యుద్ధం ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.దీంతో అప్పటి నుంచి ఏటా జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను కొనియాడుతున్నారు. కార్గిల్ యుద్ధం భారత సైన్యం అద్భుతమైన ధైర్యసాహసాలు,పరాక్రమం,త్యాగం, వ్యూహాత్మక పట్టుదల, దౌత్య విజయానికి ప్రతీకగా నిలిచింది..సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్,

# పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన



మన సాక్షి గొంతుక కోరుట్ల జూలై 26:- కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవ బడుతుందని,అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి,అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని ,ఈ శ్రావణమాసంలో శివ కేశవు లను నిష్ఠతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని , ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారని అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని,వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అదువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అన్ని మండలాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ



బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:తెలంగాణ రాష్ట్రంలో జూలై నెల నుండి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండలాలు కొత్త రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనంతరం ఏడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పెద ప్రజ లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులలో కుటుంబ సభ్యులను జోడించడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభుత్వం ఏర్పరచడం రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరుపేద ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు.



# కాటమయ్య బోనాల పండుగలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఆదిభట్ల గౌడ సంఘం అధ్యక్షులు పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కంఠమహేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడన్నల కుల దైవం కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో,అష్ట ఐశ్వర్యాలతో,సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇ సి శేఖర్ గౌడ్,పల్లె గోపాల్ గౌడ్, భూపతి గల్ల మహిపాల్,మాజీ సర్పంచ్ దేవర యాదయ్య, భూపతి గల్లా రాజు, సాయి బాబాగౌడ్,ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రజనీకాంత్ గౌడ్,రఘువీర్ గౌడ్, నరేందర్ గౌడ్,పాండురంగారెడ్డి, కోరే కలమ్మ జంగయ్య, శ్రీనివాసచారి,జంగయ్య, అమరేందర్,నరసింహ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# కోళ్ల పడకల్ గ్రామంలో మైసమ్మ, పోచమ్మ బోనాల మహోత్సవాలు: ఎలుకటి రఘుపతి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ పెద్దలు నిర్ణయించిన తేదీల ప్రకారం ఆలయాలకు చెందిన మైసమ్మ ఈదమ్మ బోనాలు నేడే ఆదివారం,అలాగే పోచమ్మ బోనాలు రేపు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి.ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు,మహిళలు,యువకులు,గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి (బీఆర్ఎస్) తెలియజేశారు.గ్రామంలో భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొంది.

# సరస్వతి విద్యాలయంలో శ్రావణమాసం బోనాలు



జులై 26 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో శ్రావణ మాసంలో భాగంగా పాఠశాలలో అంబరన్నంటిన బోనాల పండుగ ఉత్సవాలు, విద్యార్థులు గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలైన ఎల్లమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి,పోచమ్మ తల్లి దేవతలకు బోనాలు సమర్పించినారు,విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరియు పోతురాజు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు, కరస్పాండెంట్ తౌౌర విష్ణు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగుండాలని అన్నారు,అలాగే ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ బోనాల పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు, కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య , ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్,సుధాకర్, లలిత,సంతోష, మహేశ్వరి,సంధ్య,మాధవి,కృష్ణవేణి,గంగా,లక్ష్మి , ఉపేంద్ర, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు,

# గురుకులాలను సందర్శించిన తహసీల్దార్ రాంబాబు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న జ్యోతిబా పూలే మరియు సాంఘిక సంక్షేమ పాఠశాలలు కళాశాలలను మధిర మండల తహసీల్దార్ పరిశీలించడం జరిగింది.ఎడ తెరపి లేని వర్షాల నేపథ్యంలో మధిర మండలంలోని గురుకులాల్లో వసతులను పరిశీలించడం జరిగింది. వర్షాల వలన కలిగే వివిధ సమస్యలు వివరాలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్ తగు చర్యలను తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.



# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ వ్యక్తిని రిమాండ్ కు తరలింపు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ గ్రామానికి చెందిన మందాటి చందు ఏజ్ 22 సంవత్సరములు తన స్నేహితుడైన మనోజ్ దగ్గర గంజాయి కొని అందులో నుండి కొంచెం తాగి మిగిలిన గంజాయిని అమ్ముటకు ముస్తాబాద్ శివారులోని రాగా అతన్ని పట్టుకొని అతని వద్ద నుండి 102 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్ కు తరలించామని అతని స్నేహితుడు పరారీలో ఉన్నాడని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపినారు

# త్వరలో అన్ని మండలాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంబీ తెలంగాణ రాష్ట్రంలో జూలై నెల నుండి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండలాలు కొత్త రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనంతరం ఏడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకలా శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పెద ప్రజ లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులలో కుటుంబ సభ్యులను జోడించడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభుత్వం ఏర్పరచడం రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరుపేద ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు.



# ఉప్పల్ లో బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి తెలంగాణవిద్యార్థి సదస్సు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నెట్టు జగదీశ్వర్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్ లో జరుగుతున్న బీఆర్ఎస్వి తెలంగాణ విద్యార్థి సదస్సుకు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి( బంటీ) ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ ఆధ్వర్యంలో 30మంది ముఖ్య నాయకులు తరలివెళ్లడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యారంగ సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగం అంతా నీరు గార్చిందని తెలిపారు. మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్,దేశపతి శ్రీనివాస్, జగదీశ్వర్ రెడ్డి, విద్యార్థి నాయకులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి రాజ్ కుమార్, అబ్దుల్లాపూర్ మెంట్, అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా నాయకులు ఎలిమినేటి ప్రశాంత్,గ్యార వినోద్,అశోక్,ప్రసాద్,నవీన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమేధ్యేయంగాపనిచేస్తుంది

సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ,సొసైటి చైర్మన్ మైనేని నారాయణ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి ఆధ్వర్యంలో జోరుగా శంకుస్థాపనలు లబ్ధిదారుల ఆనందోత్సవాలు మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ రావినూతల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులైన తాళ్లూరి అనిల్,బండి యేసు రత్నం,కొమ్మినేని రమేష్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పదేళ్ల కల సాకారం అయిందని ఇందిరమ్మ ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు శ్రీను, భుక్యా బద్రు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బంధం సైదులు, హేమూన్,సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోవిందు, మల్లికార్జున్,సైదా,జానీ, నాని,ఇమ్మానుయేలు,నాగరాజు, రమేష్,ముత్తయ్య,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు,ప్రజలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నా కూతురు మరణానికి కారణమైన సురేష్ ను కఠినంగా శిక్షించాలి

**మృతురాలి తల్లి గాండ్ల లక్ష్మి  మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 26.**




వివరాల్లోకి వెళ్లితే ఇటీవల రామకృష్ణాపూర్ పట్టణం శివాజీ నగర్ చెందిన సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి గాండ్ల సత్యం తన కూతురు ముద్దసాని లావణ్య తో సహా ద్విచక్ర వాహనంపై పెద్దపల్లి నుండి రామకృష్ణాపూర్ కి వస్తుండగా పెద్దపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాండ్ల సత్యం అక్కడికక్కడే మరణించగా శుక్రవారం తన కూతురు ముద్దసాని లావణ్య కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. లావణ్యకు ఇదే పట్టణానికి చెందిన సురేష్ తో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరగగా కుటుంబ కలహాలతో గత కొంత కాలంగా స్థానిక శివాజీ నగర్ లోని తల్లితండ్రుల ఇంటి వద్దనే ఉంటుంది. భర్త ప్రవర్తన సరిగా లేకపోవడంతో కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకోగా అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో లావణ్య మృతి చెందగా తల్లి లక్ష్మి సహా కుటుంబ సభ్యులతో మృత దేహాన్ని లావణ్య భర్త ఇంటికి తీసుకొచ్చి ఆందోళన చేసే ప్రయత్నంలో సమాచారం అందుకున్న పోలీసులు స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద అడ్డుకోగా కొంత ఉద్రిక్తత నెలకొంది. తన కూతురును అదనపు కట్నం కోసం అల్లుడి తో సహా కుటుంబ సభ్యులు మానసికంగా వేధించే వారని, కోర్టు వ్యవహారాల విషయంలో పెద్దపల్లి కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో భర్తతో పాటు కూతురును పోగొట్టుకున్నానని తల్లడిల్లింది. కూతురును మానసిక వేదనకు కారకుడైన సురేష్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. అలాగే వివాహ సమయంలో యాభై లక్షల రూపాయల కట్నంతో పాటు ముప్పై తులాలా బంగారం ముట్ట చెప్పామని తన కూతురు మరణానానికి నష్ట పరిహారంగా కోటి రూపాయలు ఇవ్వాలని తల్లి డిమాండ్ చేయగా పెద్ద మనుషుల జోక్యంతో ఇరవై లక్షల రూపాయలు మృతురాలు తల్లికి ఇస్తామని లావణ్య భర్త, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో తిరిగి లావణ్య మృత దేహాన్ని వారి స్వగ్రామమైన ఓదెలకు దహన సంస్కరాలకు తీసుకెళ్ళారు. మృత దేహంతో ఎలాంటి ఆందోళనలు జరగకుండా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో, రామకృష్ణాపూర్, మందమర్రి ఎస్సై రాజశేఖర్ లు పహారా నిర్వహించారు.

# యూరియా కోసం రైతుల కష్టాలు.. లావణ్య జగన్

కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న రైతులు బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో.. విలేకరులకు అందజేసిన ప్రకటనలో... బిఆర్ఎస్ పార్టీ మహిళ ఉప అధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లా %ద%వికారాబాద్ జిల్లా లో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు తమ పంట పొలాల్లో పెట్టిన పంటలకు యూరియా ప్రభుత్వం సరైన స్థాయిలో అందించకపోవడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చంటి బిడ్డలతో రోడ్లపై లైన్లో నిలబడి తమ పోలాలకు ఎరువులు తీసుకుపోతున్నారు.ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇంత కష్టపడి లైన్లో నిలబడినప్పటికీ ఒకటి రెండు బ్యాగుల కంటే ఎక్కువ దొరకడం లేదని రైతులు వాపోయారు.



# సర్పంచ్ బరిలో.. గణపురం. మహేందర్ ముదిరాజ్

మహేశ్వరం మండల్ బీజేవైఎం ఉప అధ్యక్షులు గణపురం.మహేందర్ ముదిరాజ్, మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నువ్వా నేనా అన్నట్టుగా.. సర్పంచ్ మరియు ఎంపీటీసీ పోటీలకు నేను సైతం సిద్ధంగా ఉన్నాను అని బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉప అధ్యక్షులు పెద్దపులి నాగారం గ్రామ మాజీ వార్డ్ సభ్యులు.. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలలో తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నేత గణపురం మహేందర్ రిజర్వేషన్ ఖరారైన వెంటనే సర్పంచ్ కీ పోటీ చేస్తానని తెలియజేయడం జరిగింది

# నానో యూరియాని వాడి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడుల పొందండి....పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్

**మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//**




పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం.రామగుండం నియోజకవర్గం.రైతులు నూతన నానో యూరియా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి శ్రీ గడ్డం తిరుపతి గారు ఏ ఎంసి చైర్మన్ రామగుండం . ఇఫ్కో నానో యూరియా అన్ని పంటల పై సమర్థవంతంగా పనిచేస్తుంది ఇఫ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ బి.బాలాజీ గారు..నేడు పాలకుర్తి మండలంలో ని రైతు వేదిక నందు అంతర్గాం, ధర్మారం, రామగుండం మరియు పాలకుర్తి మండల సమస్త డీలర్లకు ,అభ్యుద రైతులకు,వ్యవసాయ శాఖ సిబ్బందికి ఒక రోజు నానో యూరియా పై అవగాహన కార్యక్రమం ఇఫ్కో సంస్థ (ఐఎఫ్ ఎఫ్ సి ఓ) వారు నిర్వహించారు.రైతులు ఘన రూపంలో ఉన్న యూరియాను తగ్గించి ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాను ఉపయోగించాలని,ఘన రూపంలో ఉండే ఎరువుల వాడకం వల్ల జరిగే నష్టాలను ఆయన వివరించారు.అయితే నానో ఎరువుల వాడకం వల్ల రైతులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట దిగుబడికి ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వరి పంటతో పాటు పత్తి, మొక్కజొన్న తదితర పంటల పై ద్రవ రూపంలో ఉన్న నానో యూరియాను సమపాళ్లలో పిచికారి చేయాలని సూచించారు,తద్వారా పంటకు పోషకాలతో పాటు భూసారం పెరుగుతుందన్నారు. అంతే కాకుండా నానో ఎరువు వాడకం వల్ల నేల, నీరు, పర్యావరణకు ఎలాంటి ముప్పు ఉండదన్నారు. వాడకం వల్ల రైతుల ఆరోగ్యానికి ఎలాంటి నష్టం వాటిల్లదు అని ఆయన పేర్కొన్నారు. పంటలకు వ్యాపించే చీడపీడల నివారణకు ఎంతగానోఉపయోగపడుతుందన్నారు.రైతులు నానో యూరియా విధిగా పిచికారీ చేసి అధిక దిగుబడులు సాధించవచ్చు ,మీరు ఇంతవరకు నత్రజని ఏరువు కోసం యూరియా ను ఘన /గుళికలు రూపకంగా(బస్తాలు రూపంలో) ఇప్పటి వరకు వాడుతున్నారు. ఇప్పుడు నూతన టెక్నాలజీ యూరియాను మరోవిధంగా బస్తాల రూపకంగా కాకుండా ,నానో యూరియా ద్రవ రూపంలో(బాటిల్స్ రూపంలో ) పంట ఆకుల పై కూడా పిచికారీ చేసి ,ఇదివరి కంటే తక్కువ ఖర్చు తో మంచి దిగుబడులు పొందవచ్చును .ఈ నానో యూరియా ను అన్ని పంట ఆకుల పై పిచికారీ చేసుకొని మంచి ఫలితాలు పొందవచ్చు. అంటే పంట విత్తిన / నాటిన తరువాత , కొద్దిగా పంట పెరిగి ఆకుల ఏర్పడిన పిదప , పై పాటుగా ఈ నానో యూరియా ను ఆకులు బాగా తడిచేటట్లు చేతి పంపు / పవర్ స్ప్రేయర్ / డ్రోన్ ద్వారా పిచ్చికారీ చేసుకోవచ్చు. యూరియా బస్తాలు కొని వేయాలంటే, కూలీల ఖర్చు చాలా ఎక్కువ.కాని ఈ నానో యూరియా ద్వారా ఇబ్బంది లేకుండా పంట పై పిచికారీ చేస్తే సరిపోతుంది.అట్లాగే వరి నాటి దుబ్బు చేస్తే దగ్గర నుండి ఈ నానో యూరియా పిచికారీ చేసుకోవచ్చు.పాత పద్దతి (బస్తాల)వాడినప్పుడు 30% ఎరువు పనితనం ఉంటుంది అదే నానో యూరియా వాడినప్పుడు పనితనం 80% వరకు ఉంటుంది. దీనికి తోడు యూరియా తో పోల్చితే నానో యూరియా చవక.ఒక ఎకరానికి : అర లీటర్ సరిపోతుంది,ధర : రేటు. 225 మాత్రమే పంటల పై 2 – 3 ధపాలు గా పిచికారీ చేసుకోవాలి.ఈ నానో యూరియాని వాడి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ బత్తిని శ్రీనివాస్, ఏ.ఏం.సి, ఛైర్మెన్ రామగుండం శ్రీ గడ్డం తిరుపతి , ఇఫ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ బి.బాలాజీ, సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపెల్లి శ్రీ శ్రీనాథ్ , రామగుండం ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి ఏ .జ్యోతి, మండల వ్యవసాయ అధికారులు అంతర్గాం శ్రీ కలవల సతీష్, రామగుండం శ్రీ కొప్పుల ప్రకాష్, ధర్మారం – శ్రీ బిర్రు భాస్కర్, పాలకుర్తి శ్రీ బండి ప్రమోద్ కుమార్ , నాలుగు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు డీలర్లు , అభ్యుద రైతులు పాలుగున్నారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను ప్రకటించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: బీసీల కోసం 50 ఏండ్లుగా అనేక ఉద్యమాలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని జనగామ జిల్లా బీసీ సంక్షేమ యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.శనివారం జనగామ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు.గతంలో ఏపీ నుంచి ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికయ్యారని ఈసారి తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కోరారు.అలాగే అనేక ఉద్యమాలు చేసిన ఆర్.కృష్ణయ్యకు పద్మశ్రీ, అవార్డు కూడా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



# రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలు -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని //**



రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ నేడు న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలు బీసీలపై నిజమైన ప్రేమ లేదని, వారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.“బీసీ బిడ్డగా ఈ అన్యాయాన్ని ఊరుకునే ప్రసక్తే లేదు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ బీసీలను మోసం చేస్తే, దీని మీద మా పోరాటం ముమ్మరంగా కొనసాగుతుంది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ హక్కుల విషయంలో కపట వైఖరి ప్రదర్శిస్తే, ప్రజల మధ్యలో ఆ పార్టీలు ఎండగడతాయి. బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి దగ్గర ఆమోదించాలన్న డిమాండ్పై మేము కట్టుబడి ఉన్నాం,” అని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ కొండా సురేఖ మాజీ ఉపముఖ్యమంత్రి వాకిటి శ్రీహరి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


మన సాక్షి
గొంతుక

ఆదివారం 27
జూలై 2025

## నంది అవార్డు గ్రహీత జాజాల బాలయ్య ని సన్మానించిన యాకుబ్ పాషా



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఇండియన్ కల్చర్ నేతృత్వంలో నిర్వహించిన శ్రీ నందమూరి తారక రామారావు పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాల2025 సందర్భంగా నంది అవార్డును అందుకున్న మన జనగామ ముద్దుబిడ్డ పంబాల కళా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న మద్దూరు మండలం లద్నూరు గ్రామానికి చెందిన కళాకారుడు జాజాల బాలయ్య కి జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించి వారు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు



## ఉద్యోగ విరమణ పొందిన మిరియాల దామోదర్

జూలై 26 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ ఉద్యోగ విరమణ పొందరు,ఈ ఆత్మీయ సమ్మేళనము కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి,ఉద్యోగ విరమణ పొందిన మిర్యాల దామోదర్ ని శాలువాలతో సన్మానించారు,అనంతరం అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో టీచర్లు,లెక్చరర్లు నేర్పిన విద్య సమాజంలో ఎంతో గొప్పది ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు,దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన టీచర్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు,ఈ కార్యక్రమం లో టిఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, హెచ్ సి యు హెచ్ ఓ డి తెలుగు డా, పిల్లలమర్రి రాములు, యాదాద్రి జిల్లా విద్యశాఖధికారి కె, సత్యనారాయణ, ఆత్మకూరు మండల విద్యఅధికారి కె, మహాదేవరెడ్డి విజ్ఞాన దర్శిని ఫౌండర్ అధ్యక్షులు తాటి రమేష్, కడారి సాంబశివుడు,టి ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి,మెతుకు సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి,టిఎస్ యూటిఎఫ్ ఆత్మకూరు శాఖ అధ్యక్షులు ఎ,ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శి, డి రవి, పిఆర్టీయూ అధ్యక్షులు యం లక్ష్మణ్, డిటిఎఫ్ అధ్యక్షులు ఎస్, అశోక్ రెడ్డి, టియూ పిఎస్ అధ్యక్షులు కె, శ్రీధర్ కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,మాజీ వైస్ ఎంపీపీ, పద్మ పాపయ్య ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,



## తమ్మిశెట్టి మల్లికార్జున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి తమ్మిశెట్టి మల్లికార్జున్ పుట్టినరోజు సందర్భంగా జనగామ బారాస నాయకులు శనివారం వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్,పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు,నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవం కోసమే ఇందిరమ్మ ఇళ్లు

## పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచన్నపేట మండలం, పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాథ్ పాల్గొని, కొబ్బరికాయలు కొట్టి ,భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రామంలో కూడా ఒక్క నిరుపేదకు కూడా ఇల్లు ఇవ్వలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతుందని ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేసిందని రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో పథకాలు పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి నేరుగా ప్రజలకి అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు సుండు రవి, యూత్ అధ్యక్షులు కాయిత గణేష్,ఆరుగొండ విజయ్ కాంత్,బండారి భాస్కర్,రామ్ నర్సింలు, గిద్యాల రవి,కొమ్ము శ్రీధర్,ఎర్రోళ్ల రాజు, ఆరుగొండ సాయిరామ్, బైరి సంతోష్, కాయిత అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గర్నెపల్లి వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

